

# పండగొస్తోంది జాగ్రత్త

చెళ్ళూరి సీతారాజేశ్వరరావు

సింగినాదం వడ్డీలెక్కలు చూసుకుని ఆరిపోయిన బీడీ తిరిగి వెల్గించి పంచాంగం యధాలాపంగా చూస్తున్నాడు పదో తారీఖున దీపావళిపండగ. శీతాకాలం చన్నీటిస్నానం చేసినట్లు సింగినాదం హృదయం ఝల్లుమంది దొంగాడికి పోలీసంటే భయమన్నట్లు పండగలొస్తుంటే సింగినాదానికి భయం. 'గోపాలంగాడు ఈపాటికి ప్రయాణ సన్నాహంలో వుంటాడు..." అనుకున్నాడు.

సింగినాదం వడ్డీలకి వడ్డీలు కట్టి, కక్కుర్తిపడి కడుపు మాడ్చుకుని నాలుగెకరాలు- అరలకారం సంపాదించాడు. వంశోద్ధారకుడు లేకపోయినా చాన్నాళ్లకి ఆడపిల్ల పుట్టింది పెళ్ళిలో మాటవరసకి గోపాలంతో కొడుకైనా అల్లుడైనా నువ్వే' అన్నాడు సింగినాదం గోపాలం మొదట్లో పండగలకి మావగారి ఆహ్వానాన్ని మన్నించి వచ్చేవాడు రానురాను 'మీరు వేరే పిలవాలా?' అంటూ శివరాత్రి దగ్గర్నుంచీ సంక్రాంతిదాకా వస్తున్నాడు సింగినాదం పిలవకపోయినా. అయిదుగురు పిల్లల తండ్రయినా గోపాలం తన అలవాటు ఏమాత్రం మార్చుకోలేదు

తనెంత నిర్వాకస్తుడో గోపాలం అంత దుబారా మనిషి అయిదు రూపా




యిలు అయిదు పైసల్లా మార్చేస్తాడు ఈ గోపాలం తన వారసుడు కాదని సింగినాదం గ్రహించి దత్తతకోసం ప్రయత్నిస్తున్నాడు. మర్యాదలకిపోయి పండగ పండగకీ నాలుగువందలు వదుల్చుకోవడం సింగినాదానికి చిరాగ్గానే వుంది. అదే వడ్డీకిస్తే ఈపాటికి తనో అరఎకరం కొనేవాడు

సింగినాదం దీర్ఘంగా ఆలోచించాడు. భార్య భోజనానికి పిలుస్తున్నా కదల్లేదు. ఇంతలో దివ్యమైన ఆలోచన వచ్చింది

తిరుపతి యాత్రకి వెళుతున్నట్లు వుత్తరం రాసి పడేశాడు. ఇలా రెండు మూడుసార్లు చేస్తే సిగ్గుపడి వాడురారు. సింగినాదం ఆనందం ఎన్నోరోజులు నిల్వలేదు. నాల్గురోజులు తిరిగేసరికి గోపాలం సంసారంతో దిగాడు.

సింగినాదం వెలవెలబోయాడు.

"నాకూ తిరపతియాత్ర వుందండి మావగారూ, మీరు వెళుతున్నారని బయలుదేరి వచ్చేశాను "

పండగ ఖర్చుకి మూడింతలవుతుందని సింగినాదం గ్రహించేశాడు. "టూరిస్ట్ వెళ్ళేడేట్లు మార్చారోయ్" అబద్ధం కల్పించాడు.

"తిరపతి వెళదామని మాటవరుసకయినా అనేలేదేమండీ ?" సావిత్రమ్మ మొగుణ్ని నిలదీసింది.

"తెలివితక్కువ సన్యాసిపీనుగా

నోర్మూయ్యవే." సింగినాదం మండి పడ్డాడు.

ఇంకా వారంరోజులుంది పండగ ఇప్పట్నుంచి తిష్టవేస్తాడేమిటి ఖర్మ... సింగినాదం కుతకుత లాడిపోయాడు. పిచ్చికుక్కలా తిరిగేవాడు వచ్చిన భాషలోను రానిభాషల్లోను గోపాలాన్ని తిట్టేసుకున్నాడు ప్రక్కపేటలోవున్న స్నేహితుడి దగ్గరకి సలహాకెళ్ళాడు, లోకత్వంలో ఆతడు సింగినాదానికి గురువు

"ఇవాళ కోర్టుకి ఏలూరు వెళుతున్నాను అక్కడ్నుంచి ఆఫీసువాళ్ళిచ్చినట్లు టెలిగ్రాం యిచ్చేస్తాను "

సింగినాదం మతాబాలా వెలిగిపోయాడు ఇంటికిపోయి టెలిగ్రాం ఎప్పుడు వస్తుందానని ఎదురుచూస్తూ కూర్చున్నాడు. రాత్రి ఆరున్నరకి టెలిగ్రాం వచ్చింది

"ఆరె పండక్కి వుంటావనుకున్నాను" సింగినాదం మొసలి కన్నీరు కార్చాడు.

గోపాలం టెలిగ్రాం చూసి పకపకా నవ్వాడు.

"ఎందుకు నవ్వుతావు?"

"ఇది ఎవరో నన్ను ఫూల్ చెయ్యడానికి యిచ్చారండీ. నాలుగు రోజుల క్రితమే బెజవాడ ట్రాన్స్ఫరయింది. మీతో చెప్పడం మరిచిపోయాను."

సింగినాదం తల తిరిగిపోయింది. 'పీడితెలివి కాలిపోనూ? ఎత్తుకి పైఎత్తు వేస్తున్నాడే?" రాత్రల్లా నిద్రమాని ఆలోచించాడు. ఇక నాలుగు రోజులుంది పండగ. గోపాలంగాడికి తిరుగులేని అస్త్రం వాడాలి అనుకున్నాడు

తెల్లవారి లేదాక సింగినాదం గృహప్రవేశం శుభలేఖ తయారుచేశాడు "మధ్యాహ్నం బండికే వెళ్లాలి సావిత్రీ మనం ... వెళ్లకపోతే కామరాజు వూరుకోడు "

"అమ్మాయి వుండగా నేనెలా రానండీ..."

"మనం వచ్చేదాకా వుంటారు..." అయిష్టాన్ని జొప్పిస్తూ అన్నాడు।

గోపాలం అక్కడే వున్నాడు. సింగినాదం ఎత్తు గ్రహించేసి "మేం ఒక్కళ్ళం ఎందుకులెండి...విజయవాడకి టిక్కెట్టు తీసుక్కరండి ... మళ్ళీ వస్తాం.'' అన్నాడు.

కొంచెంలో తెమిలిందని సింగినాదం టిక్కెట్లు తీసుకొచ్చాడు. అప్పటికి గోపాలం తయారుగా వున్నాడు "కొంచెం పనివుంది...నాలుగింటికి బయలుదేర్దాం" అన్నాడు సింగినాదం. బండిలో ఎక్కాక గోపాలం "మీరల్లా వెళ్ళగానే కామరాజుగారు కోర్టుపనిమీద దిగారు... అత్తయ్యగారు ఆమె గొల్సు వాళ్ళమ్మాయికి యిచ్చారు పండగ కట్నం ముట్టింది ." నవ్వాడు చెబుతూ।

రెండింతలు పూడింది. శ్రమా మిగిలింది సింగినాదానికి.